జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





06 ఆదివారం, సెప్టెంబర్ 2026 పేజీలు:20



02లో

## చెంచుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- చెంచు కుటుంబాల పునరావాసానికి రూ.4.50 కోట్లతో అభివృద్ధి పనులు
- బాచారంలో ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణానికి మంత్రులు దినసరి సీతక్క, జూపల్లి కృష్ణారావు,ఎంపీ, కలెక్టర్ శంకుస్థాపన

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం







- మహిళా సంఘాలకు విస్తృతంగా ఉపాధి వ్యాపార అవకాశాలు మంత్రి సీతక్క
- కొల్లాపూర్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5
( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ సొంత కాళ్లపై నిలబడేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాలను కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం చేయకుండా, వివిధ రంగాల్లో వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్ద కొత్తపల్లి, కొల్లాపూర్ మండలాల పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ లతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రోడ్డు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాజా గారి బంగ్లా ఆవరణలో 1000 రోజు ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..... మహిళలకు నిరంతరం పని కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల యూనిఫాంలు, పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు తదితర పనులను మహిళా సంఘాల సభ్యులకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని,ఈ విధంగా మహిళా సంఘాల సభ్యులకు స్థిరమైన ఆదాయ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# చెంచుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

నాగర్‌కర్నూల్ నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన 257 చెంచు కుటుంబాల పునరావాసం కోసం కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలంలోని బాచారం గ్రామంలో ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బాచారం గ్రామంలో రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పునరావాస కాలనీ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు దినసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెంచుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు కుటుంబాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పునరావాస కాలనీలో సురక్షితమైన, గౌరవప్రదమైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. కాలనీలో అవసరమైన రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎఫ్‌డీఓ చంద్రప్రకాశ్ సింగల్ చర్లపల్లి పాచారం, అదనపు కలెక్టర్ దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన చెంచు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ సొంత కాళ్లపై నిలబడేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాలను కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం చేయకుండా, వివిధ రంగాల్లో వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్ద కొత్తపల్లి, కొల్లాపూర్ మండలాల పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ లతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రోడ్డు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాజా గారి బంగ్లా ఆవరణలో 1000 రోజు ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..... మహిళలకు నిరంతరం పని కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల యూనిఫాంలు, పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు తదితర పనులను మహిళా సంఘాల సభ్యులకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని,ఈ విధంగా మహిళా సంఘాల సభ్యులకు స్థిరమైన ఆదాయ మార్గాలను

మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రూ. 2.53 కోట్ల మేర కమిషన్ ఆదాయం మహిళా సంఘాలకు లభించిందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళా సంఘాలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి ఉపాధితో పాటు ఆదాయ అవకాశాలను కూడా కల్పిస్తున్నామని చెప్పారు.ప్రతి మహిళ ఏదో ఒక వ్యాపారం లేదా స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగస్వామి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఉత్పత్తి చేసిన విద్యుత్తును స్వయంగా వినియోగించుకోవడంతో పాటు మిగులు విద్యుత్తును విక్రయించడం ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు.మహిళ ఆర్థికంగా, సామాజికంగా సంతోషంగా ఉంటే కుటుంబం బలోపేతం అవుతుందని, కుటుంబాలు బాగుంటే గ్రామాలు, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల నిర్వహణకు గతంలో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురయ్యేవని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం మహిళా సంఘాలకు ప్రత్యేకంగా ఇందిర మహిళా శక్తి భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.మహిళలు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు రవాణా సౌకర్యం కూడా కీలకమని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు.మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడంతో పాటు సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థులు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని,తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ సోనియా గాంధీ నేతృత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ పరిధిలోని రహదారుల అభివృద్ధికి సుమారు రూ. 500 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదనంగా మరో రూ. 100 కోట్లతో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "ఉచిత కంటి వైద్య శిబిరం "

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )**



మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాల లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి కంటి వైద్య శిబిరం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని నిర్వాహకుడు డు రహత్ ఆలీ తెలిపారు. ఈ కంటి వైద్య పరీక్షలు చేసుకోవడానికి వచ్చే వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో పాటు గతం లో వాడిన మందుల రషీదులు తెచ్చుకోవాలని తెలియ జేశారు. చూపు లోపం ఉన్నవారికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ తో పాటు ఆపరేషన్ కి వచ్చే వారికి రవాణా వసతి మరియు భోజన సౌకర్యం శంకర ఆసుపత్రి హైదరాబాద్ వారు కల్పిస్తారని ఈ అవకాశాన్ని మహమ్మదాబాద్ మండలంలోని అన్ని గ్రామాలకు ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.

## "జ్ఞానానికి జయహో గురువులకు వందనం "

### మహమ్మాదాబాద్ మండలం లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల్లో ఘనంగా "ఉపాధ్యాయ దినోత్సవం "

**మహమ్మాదాబాద్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )**







మండలం కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాలు ఏ టి ఆర్, బ్రిలియంట్, భాష్యం, నంచర్ల, మంగం పేట్, చౌదర్పల్లి, గాదిర్యాల్,జూలపల్లి ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాతమీకోన్నత పాఠశాల ల్లో శు క్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రసంగాలు నిర్వహించి విద్యా మరియు గురువుల గొప్పతనాన్ని కొనియాడారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మరియు నైతిక విలువలతో కూడిన బోధన అవసరమని అన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఆదర్శ వ్యక్తిగా నిలుస్తాడని అందుకే ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన అంశాల్ని శ్రద్ధగా విని క్రమశిక్షణతో విద్య ను అభ్యసించి కన్న తల్లిదండ్రులకు విద్యను అందించిన పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు ఆయా గ్రామాల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం గ్రామాల ప్రజా ప్రతినిధులు యువకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నంబావిలో పాన్‌షాపులు, బేకరీలపై పోలీసుల మెరుపుదాడులు

- నిషేధిత పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా
- నార్కోటిక్ డాగ్స్‌తో ఆకస్మిక తనిఖీలు.. ఎస్సై రామన్ గౌడ్ హెచ్చరిక

**చిన్నంబావి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పాన్‌షాపులు, బేకరీలు, టీ హోటళ్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఆర్‌ఎంపీ క్లినిక్‌లు, తనిఖీ చేశారు.నార్కోటిక్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాన్‌షాపుల్లో గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ఆరా తీశారు.విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రామన్ గౌడ్ స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.







### సమాచారం ఇవ్వండి

అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, మత్తు పదార్థాలు లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్కోటిక్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్, పరశురాముడు, కానిస్టేబుళ్లు కర్ణాకర్, రాంబాబు, స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన ఆరూ గ్యారెంటీలు ఏమయ్యాయి

## బిఆర్ఎస్ నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**నర్వ సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి**

కాంగ్రెస్ పాలనలో చేస్తామన్న 6 గ్యారంటీలు ఏమయ్యాయి అంటూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు, ఈ సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లో జరిగిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రధాన పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించిన చిట్టెం



రామ్మోహన్ రెడ్డిఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ హయాంలో కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క నాయకుడు కూడా జై తెలంగాణ అని అనడం లేదు ఎందుకు అని నేను ప్రశ్నిస్తున్నాను..నేడు తెలంగాణ పోలీసులు అనుభవిస్తున్న సౌకర్యాలు ఎవరు ఇచ్చారు.. ఇన్నోవాలు ఎస్సై ఆఫీసుకు 25000 ఎస్పీ ఆఫీస్ కు 35000 ఫ్రెండ్లీ పోలీస్ అంటూ ఎవరు కల్పించారు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అప్పుడు పెన్షన్ ఇస్తా ఇప్పుడు పెన్షన్ ఇస్తా అని చెబుతున్నావ్ కదా ముందు మా బాకీ ఇవ్వు అని ప్రజలు అడుగుతున్నారు..నర్వ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ను ఒక ఆఫీస్ లాగా చేసింది రామ్మోహన్ రెడ్డి అది ఎందుకు గుర్తించడం లేదు.. నర్వచెరువు నుండి రైతులకు నీరు ఎందుకు వెళ్లడం లేదు.. ప్రభుత్వం ఏం చేస్తోంది.. చేపల చెరువు విషయంలో ఎంపీపీ అల్లుడు అని చూడకుండా నర్వ మండల రైతులు ఆయనను



తరిమికొట్టారు ఇది అభినందించాల్సిన విషయం.. ఇకముందు కూడా రైతులకు ఎటువంటి కష్టం కలిగిన బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది రామ్మోహన్ రెడ్డి ముందుంటాడు అని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సిగలు ఉండే చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ, మక్తల్ మార్కెట్ మాజీ చైర్మన్ నరసింహులు గౌడ్, నాయకులు దండు అయ్యప్ప, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శంకర్, వడ్డే ఆంజనేయులు, ఆ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్ద చింతరేవులలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - ఉడిపి పాలిమార్ పీఠాధిపతుల సమక్షంలో ప్రత్యేక పూజలు-భక్తులతో శ్రీకృష్ణునికి అభిషేకాలు

**గద్వాల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**







జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన 15వ శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నప్రసాద సత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం రాత్రి,శనివారం వైభవంగా నిర్వహించారు.ఉడిపి పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాదిశ తీర్థ శ్రీపాదుల సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను,శ్రీకృష్ణుడి బాల్య లీలలను భక్తులకు వివరించారు.మహిళా భక్తులు సత్రంలో మినీ బృందావనాన్ని ఏర్పాటు చేసి,శ్రీకృష్ణుడి జననం నుంచి గోకులంలో జరిగిన వివిధ లీలలను, ఘట్టాలను ప్రదర్శించారు.కర్ణాటక,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు బాలకృష్ణుడికి శుద్ధజలం,ఆవుపాలు,బిల్వపత్రాలతో వేదమంత్రాల మధ్య ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం గోవులకు ప్రత్యేక పూజలు చేశారు.తులసికోట వద్ద చంద్రుని అనుగ్రహం కోసం భక్తులతో ఆవుపాలు,బిల్వపత్రాలతో అభిషేక పూజలు నిర్వహించారు.బ్రహ్మముహూర్తంలో మూల రామునికి నిత్యపూజలతో పాటు ఆలయంలోని హనుమంతుడికి పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేక పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు, భక్తజనులు శ్రీకృష్ణుని కీర్తిస్తూ భజనలు, కీర్తనలు ఆలపించారు.కృష్ణానదిలో పుణ్యస్నానాల అనంతరం సత్రంలో స్వామివారికి పల్లకి సేవ,సుదర్శన చక్ర మండల పూజలను మేళతాళాల మధ్య నిర్వహించారు.అనంతరం ఉట్ల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో,ఉత్సాహంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్ల ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమం అనంతరం పీఠాధిపతుల ఆశీర్వాదం, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు,అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి,దేవాలయ చైర్మన్ గిరిరావుతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బియ్యపు గింజలపై గోవిందా.. గోపాల నామస్మరణ

## - సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవానికి 10 వేల అక్షితలు సిద్ధం



**గద్వాల,సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవాలను ప్రతి సంవత్సరం ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేణుస్వామి తెలిపారు.కల్యాణోత్సవంలో భాగంగా కల్యాణం,రథోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా కల్యాణ అక్షితల కోసం 42 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో 10 వేల బియ్యపు గింజలపై 'గోవిందా.. గోపాల' నామస్మరణను రాయడం విశేషంగా నిలిచింది.ఆలయ అర్చకులు తల్లి శకుంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం రాత్రి 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం,అనంతరం ఆదివారం రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.భక్తులు నామస్మరణతో సిద్ధం చేసిన అక్షితలను ప్రతి ఏటా స్వామివారి కల్యాణోత్సవంలో వినియోగిస్తున్నట్లు శకుంతల లక్ష్మీనారాయణ తెలిపారు.బియ్యపు గింజలపై నామస్మరణతో సిద్ధం చేసిన అక్షితలను భాజాభజంత్రీలు,మంగళవాయిద్యాల నడుమ గ్రామ ప్రజలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు.భక్తుల గోవింద నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో పాటు సకాలంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని అర్చకులు ఆకాంక్షించారు.శ్రీ సంతాన గోపాలస్వామి వారి అనుగ్రహం సర్వజనులపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు,హరినాథ్‌రెడ్డి దంపతులు,శేషయ్య,వెంకటేష్‌స్వామి,గ్రామ సర్పంచ్ రంగస్వామి,మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి,కృష్ణారెడ్డి,భజన భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఖ

# నిరుపేద కుటుంబానికి వెన్న ఈశ్వరప్ప చేయూత



ఆపదలో అండగా బీజేపీ నేత వెన్న ఈశ్వరప్ప.. నిరుపేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయంగండీడ్: గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన కామి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుడికి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ రేణుక దశరథ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 05:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిసిసి ప్రజా బంగ్లాలో డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆదేశానుసారం భారత మాజీ రాష్ట్రపతి విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5వ తేదీ జయంతి సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను మరువలేనివి అని వారు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మధు నాయుడు, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,కొత్త గణేష్,జహంగీర్, మోహిన్,ఎండి.మహబూబ్,యోన,ఆనంద్ రాజ్,పరుశ తదితరులు ఉన్నారు.




# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## - ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కానుక

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని గీతాంజలి అప్పర్ ప్రైమరీ స్కూల్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సంప్రదాయ బహుమతులకు బదులుగా ఉపాధ్యాయులకు గులాబీ మొక్కలను అందించారు ఈ సందర్భంగాప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ మాట్లాడుతూ, గులాబీ మొక్క ప్రతి విద్యార్థి ఎదుగుదలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మొక్కకు నీరు, పోషణ, సంరక్షణ అవసరమైనట్లే, విద్యార్థులకు ప్రేమ, శ్రద్ధ, ప్రోత్సాహం మరియు సరైన మార్గదర్శకత్వం అవసరమని అన్నారు. కరస్పాండెంట్ సి. నరేష్ ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులను ప్రేమతో, శ్రద్ధతో తీర్చిదిద్ది, వారి భవిష్యత్తును పుష్పింపజేయాలి అనే అందమైన సందేశాన్ని ఈ కార్యక్రమం అందించిందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మల్దకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

## - విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవం -ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన కళాశాల యాజమాన్యం

**మల్దకల్ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మల్దకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం.హృదయరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,ప్రిన్సిపాల్, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాత్రలను స్వీకరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థులు తరగతులను నిర్వహించడంతో పాటు కళాశాల పరిపాలన విధానాలను స్వయంగా అనుభవించి ఉత్సాహంగా నేర్చుకున్నారు.అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డీఐఈఓ ఎం.హృదయరాజు మాట్లాడుతూ,తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితానికి ఉపాధ్యాయుడే మార్గదర్శి అని అన్నారు.ఉపాధ్యాయులు సూచించే మంచి విషయాలను ఆచరిస్తూ,సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగడమే వారికి ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు.ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని,మంచి హృదయంతో వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షించే వ్యక్తి ఉపాధ్యాయుడని అన్నారు.సాంకేతికత ద్వారా ఆన్‌లైన్‌లో ఎంత సమాచారం పొందినప్పటికీ,దానిని ఎలా,ఏ విధంగా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేసేందుకు గురువు తప్పనిసరి అని పేర్కొన్నారు. గురువు లేని విద్య గమ్యం లేని ప్రయాణం వంటిదని అన్నారు.వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు పెన్నులను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్,భాగ్యలక్ష్మి, గోవర్ధన్ శెట్టి,మాధురి, శ్రీకాంత్,సుధాకర్, ఇష్తికార్, కమలహాసన్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సువర్ణమ్మ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా

## తల్లిదండ్రులు, నానమ్మతాతల జ్ఞాపకార్థం కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**

పుట్టిన ఊరంటే ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. జీవన ప్రయాణంలో ఎక్కడికి వెళ్లినా,ఎన్ని విజయాలు సాధించినా, తాను పుట్టి పెరిగిన నేలను మరచిపోకుండా స్వగ్రామానికి ఏదైనా చేయాలనే తపన కొందరిలో మాత్రమే కనిపిస్తుంది. అలాంటి సేవా భావంతో స్వగ్రామానికి శాశ్వతమైన గుర్తుగా నిలిచే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన పోవానపు జంగం శ్రీనివాసులు, ఆయన సోదరులు.వ్యాపార రంగంలో కష్టపడి ఎదుగుతూనే తమ మూలాలను మరచిపోకుండా గ్రామాభివృద్ధి, ప్రజా సేవకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. తల్లిదండ్రులు, నానమ్మతాతల జ్ఞాపకార్థం పుల్గర్‌చర్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. గ్రామ ప్రజలందరికీ ఈ మండపాన్ని ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నది వారి ప్రధాన సంకల్పంగా పేర్కొన్నారు.వేదమంత్రాల నడుమ గడప ప్రతిష్ఠగ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గడప ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాల నడుమ, గ్రామస్థుల సమక్షంలో ఆలయ ముఖద్వార గడప ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పోవానపు జంగం శ్రీనివాసులు, ఆయన సోదరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీనివాసులు ప్రస్తావించారు. సరైన సౌకర్యాలు లేక టెంట్లు ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తున్న పరిస్థితిని గమనించిన ఆయన, గ్రామానికి శాశ్వతమైన కళ్యాణ మండపం అవసరమని భావించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వివాహాలు, శుభకార్యాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో కళ్యాణ మండప నిర్మాణానికి ముందుకు వచ్చినట్లు వెల్లడించారు.

### సేవా భావంతో ముందుకు వచ్చిన సోదరులు

పోవానపు జంగం శ్రీనివాసులు మాట్లాడుతూ పుట్టిన ఊరితో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. తల్లిదండ్రులు, నానమ్మతాతలు తమకు అందించిన విలువలను జీవితంలో కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.గ్రామంలో ఎవరైనా వివాహం లేదా ఇతర శుభకార్యం నిర్వహించుకోవాలనుకుంటే కుల, మత, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ సమానంగా కళ్యాణ మండప సేవలు అందించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామానికి అవసరమైన సమయంలో తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని శ్రీనివాసులు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తనను ఒక కుటుంబ సభ్యుడిగా భావించాలని, స్వగ్రామానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తానని అన్నారు.వ్యవసాయ కుటుంబం నుంచి వ్యాపార రంగం వరకు గ్రామానికి చెందిన పోవానపు మశన్న, గౌరమ్మ దంపతుల కుమారుడు పోవానపు బాలస్వామి.వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకున్న బాలస్వామి, లక్ష్మీదేవమ్మ దంపతులకు ఏడుగురు సంతానం. నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. ముగ్గురు కుమారుల్లో పెద్దవారు పోవానపు జంగం శ్రీనివాసులు కాగా, అనంతరం మోహన్, శ్రీరామ్ ఉన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఈ అన్నదమ్ములు చిన్ననాటి నుంచే కష్టపడి పనిచేయడం, పట్టుదలతో ముందుకు సాగడం నేర్చుకున్నారు.కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో బాలస్వామిలక్ష్మీదేవమ్మ దంపతులు కర్నూలుకు వలస వెళ్లి అక్కడ జీవనోపాధిని కొనసాగించారు.కుటుంబాన్ని పోషించేందుకు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూనే పిల్లల భవిష్యత్తుకు బాటలు వేశారు. తల్లిదండ్రుల కష్టాలను దగ్గరగా చూసిన శ్రీనివాసులు, ఆయన సోదరులు జీవితంలో స్వయం కృషితో ఎదగాలనే సంకల్పంతో వ్యాపార రంగంలో అడుగుపెట్టారు.

### చిన్న వ్యాపారం నుంచి రియల్ ఎస్టేట్ వరకు

శ్రీనివాసులు, ఆయన సోదరుల వ్యాపార ప్రస్థానం చిన్నస్థాయి కార్యకలాపాలతో ప్రారంభమైంది. తొలుత వాటర్ ప్లాంట్ వంటి వ్యాపారాలను నిర్వహిస్తూ అనుభవాన్ని సంపాదించారు. అనంతరం తమ వ్యాపార కార్యకలాపాలను వివిధ రంగాలకు విస్తరించారు.క్రమంగా రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టి పట్టుదల, కష్టపడి పనిచేసే స్వభావం, వ్యాపార దక్షతతో ముందుకు సాగారు. అన్నదమ్ముల మధ్య సమన్వయం, పరస్పర సహకారం వారి వ్యాపార ప్రస్థానానికి బలంగా మారింది.వ్యాపార రంగంలో ఎదిగినప్పటికీ తమ పుట్టిన ఊరిని మాత్రం మరచిపోలేదు. తమ తల్లిదండ్రులు, పూర్వీకుల జ్ఞాపకాలు ముడిపడి ఉన్న పుల్గర్‌చర్ల గ్రామానికి ఏదైనా శాశ్వతంగా ఉపయోగపడే కార్యక్రమం చేయాలనే ఆలోచనతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ముఖద్వారం తమ తల్లిదండ్రుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవాలనే ఉద్దేశంతో పెబ్బేరులో కొల్లాపూర్ కమాన్ చౌరస్తాగా పేరొందిన చింతకుంట అనుమాండ్ల ముఖద్వారాన్ని నిర్మించినట్లు శ్రీనివాసులు తెలిపారు.తల్లిదండ్రులు తమకు అందించిన కష్టపడే తత్వం, నిబద్ధత, ఇతరులకు సహాయం చేయాలనే గుణాలను జీవితాంతం కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళిగా భావిస్తున్నామని చెప్పారు.ఒక కుటుంబానికి మాత్రమే పరిమితమయ్యే జ్ఞాపకంగా కాకుండా, ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాల రూపంలో తల్లిదండ్రుల జ్ఞాపకాలను నిలుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి అమావాస్య అన్నదానం సేవా కార్యక్రమాల్లో భాగంగా పాతపల్లి గ్రామంలోని చింతకుంట అనుమాండ్ల దేవాలయంలో ప్రతి నెల అమావాస్య రోజున



అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాసులు, ఆయన సోదరులు నిర్వహిస్తున్నారు.కొంతకాలంగా తమ సొంత ఖర్చులతోనే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ భక్తులు, పేదలు, అవసరమైన వారికి అన్నదానం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఎలాంటి స్వార్థ ప్రయోజనం లేకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వారు పేర్కొంటున్నారు.అన్నదానం ద్వారా ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం, ఆలయాలు మరియు గ్రామాలకు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను సేవా దృక్పథంతో కొనసాగిస్తున్నారు.గ్రామంలో పెళ్లిళ్లకు ఇబ్బందులు గమనించి పుల్గర్‌చర్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించే సమయంలో సరైన వసతులు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శ్రీనివాసులు గమనించారు.వివాహ వేడుకల కోసం టెంట్లు ఏర్పాటు చేసుకోవడం, ఇతర ఏర్పాట్లకు అదనపు ఖర్చులు చేయాల్సి రావడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉండాలని భావించారు. దీంతో దేవాలయం సమీపంలో ఒక కళ్యాణ మండపాన్ని నిర్మించాలని నిర్ణయించారు.తల్లిదండ్రులు, నానమ్మతాతల జ్ఞాపకార్థంగా నిర్మించనున్న ఈ కళ్యాణ మండపం భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా ఉండాలన్నది వారి ఆలోచనగా పేర్కొన్నారు.పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగం వివాహ కార్యక్రమాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారంగా మారుతున్న పరిస్థితుల్లో గ్రామంలో ఉచిత కళ్యాణ మండపం అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామంలోని ప్రతి కుటుంబం ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని శ్రీనివాసులు తెలిపారు.కులం, మతం, ఆర్థిక స్థితిగతులు అనే తేడాలు లేకుండా గ్రామ ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే తమ కుటుంబ సంకల్పమని స్పష్టం చేశారు.గ్రామ సర్పంచ్ అభినందనలుగ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు మాట్లాడుతూ పుల్గర్‌చర్ల గ్రామానికి ఉపయోగపడే గొప్ప కార్యక్రమానికి శ్రీనివాసులు, ఆయన సోదరులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపం రాబోయే తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప సేవా భావానికి నిదర్శనమన్నారు.ఎన్నో ఏళ్లుగా గ్రామంలో ఉన్న కళ్యాణ మండపం అవసరాన్ని గుర్తించి, ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు ముందుకు రావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వివాహాల సమయంలో ఈ కళ్యాణ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పుట్టిన ఊరిపై మమకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీనివాసులు,ఆయన సోదరులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సంపాదనలో కొంత సమాజానికి.ఎదుగుదలలో కొంత స్వగ్రామానికి అన్నదానం నుంచి ముఖద్వారాల నిర్మాణం వరకు, ఇప్పుడు గ్రామ ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే కళ్యాణ మండప నిర్మాణం వరకు శ్రీనివాసులు, ఆయన సోదరులు చేపడుతున్న కార్యక్రమాలు సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.సంపాదనలో కొంత సమాజానికి.. ఎదుగుదలలో కొంత స్వగ్రామానికి అనే భావనతో ముందుకు సాగుతున్న వారి సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.తల్లిదండ్రుల జ్ఞాపకాలను కేవలం ఇంటి గోడల మధ్య ఫొటోలుగా కాకుండా, ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాల రూపంలో చిరస్థాయిగా నిలపాలన్న ఆలోచన అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలన్న తపనతో చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు పుల్గర్‌చర్ల గ్రామానికి భవిష్యత్తులో మరింత ప్రయోజనం చేకూర్చాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.తల్లిదండ్రులు,నానమ్మతాతల జ్ఞాపకార్థంగా నిర్మించనున్న కళ్యాణ మండపం పుల్గర్‌చర్ల గ్రామానికి ఒక శాశ్వత సేవా చిహ్నంగా నిలవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు, ఉప సర్పంచ్ జుర్రు చెన్నమ్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, మాణిక్యరెడ్డి, మల్లెపూల నరసింహ, బాబూరెడ్డి, మురళిరెడ్డి, రాంరెడ్డి, మల్లెపూల చిన్నస్వాములు, గణపతి, నాగరాజు, నరేష్, అపారాల నరసింహ, సత్యరెడ్డి, నారాయణశెట్టి, శేషికాపూర్,దండురాముడు,వడ్డే తిరుపతయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం

## - ఎమ్మార్వో ,ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలంలో ప్రత్యేక సమావేశం

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 05:**

ఇటిక్యాల మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శనివారం ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో రామా దేవి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ పంచాయతీల అభివృద్ధి,ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అజ్ఞాన చీకట్లను తొలగించి విజ్ఞాన వెలుగులు పంచే గురువు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల పరిధిలోని తుంకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.కిరణ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్నటువంటి స్థానం మరెవరికీ లేదని, తరగతి గదులలో విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం వైపు పయనించేలా ఎంతో కృషి చేస్తారని అన్నారు. బావి భారత పౌరులు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటారని, అటువంటి విద్యార్థులను తయారు చేసే బాధ్యత ఎక్కువగా గురువు పైన ఉందని అన్నారు. విద్యార్థులు గురువు చెప్పే విషయాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో దేశం గర్వించేలా తయారు కావాలని అన్నారు. సమాజంలో ఉన్న గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించి, సముచిత స్థానం ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి,వాలంటీరు అరుణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులు, యువత హామీలపై బీఆర్ఎస్ భారీ ధర్నా

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 05;**

కాంగ్రెస్ పార్టీ1000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపిస్తూ గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో శనివారం గద్వాలలో భారీ ర్యాలీ,ధర్నా నిర్వహించారు. కృష్ణవేణి చౌక్ నుంచి వైఎస్సార్ చౌక్ వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. డా. ఆంజనేయ గౌడ్, బీఎస్.కేశవ్ మాట్లాడుతూ,ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,జాబ్ క్యాలెండర్,యూత్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు,బాసు శ్యామల,పద్మ వెంకటేశ్వర రెడ్డి, పులిపాటి వెంకటేష్, చిత్తరి మంజుల రాణి కిరణ్,కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ, టీఎన్ఆర్ జగదీష్, గువ్వల గోపాల్, జి.రాఘవేంద్ర రెడ్డి, కోటేష్,సర్పంచులు సత్యాన్న,సాకి డేవిడ్, భరత్ సింహారెడ్డి,శేఖర్ నాయుడు,శ్రీరాములు, తిరుమలేష్,బాసు గోపాల్,వెంకటేష్ నాయుడు, ఆంజనేయులు, నాగరాజు,లక్ష్మారెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం అసెంబ్లీలో గళం విప్పుతా

### - విలేకరులపై దాడులు తీవ్రంగా పరిగణించాలి :

### దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని దేవరకద్ర శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ అంశాన్ని రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గళం విప్పుతానని హామీ ఇచ్చారు. భూత్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై తరచూ దాడులు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో న్యాయవాదుల రక్షణ కోసం తీసుకొచ్చిన తరహాలోనే జర్నలిస్టుల విధి నిర్వహణకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం అవసరమన్నారు. ఈ విషయాన్ని శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జర్నలిస్టుల రక్షణకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారి జిల్లల రఘు, వార్తా వేదిక సంపాదకుడు చంద్రశేఖర్ గౌడ్, చిక్కా వెంకట్, గోకులం వెంకటేష్, దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షుడు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూత్పూర్‌లోని పీఎం శ్రీ జెడ్పీహెచెస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆనందమ్మ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని విద్యార్థుల సమక్షంలో సన్మానించడం ద్వారా గురువుల పట్ల గౌరవం, వారి సేవల పట్ల అవగాహన విద్యార్థుల్లో మరింత పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రత్యేక అవసరాల పిల్లలకు అండగా ప్రభుత్వం

## - సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు సహాయక పరికరాల గుర్తింపు, అంచనా శిబిరాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సహాయక పరికరాలను అందించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాలో సెప్టెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు సహాయక పరికరాల గుర్తింపు, అంచనా శిబిరాలను నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సహకారంతో ఈ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 202627 విద్యా సంవత్సరంలో సహాయక పరికరాలు అవసరమైన ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన పరికరాలను అందించేందుకు ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి ఐ. విజయకుమారి తెలిపారు.

**మూడు రోజుల పాటు శిబిరాలు :**

శిబిరాలు మహబూబ్‌నగర్ పట్టణ భవిత కేంద్రం, మెట్టుగడ్డ, పిల్లలమర్రి రోడ్లో ప్రతిరోజూ ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 7: దేవరకద్ర, చిన్నచింతకుంట, కోయిలకొండ, అడ్డాకల్, మూసాపేట, భూత్పూర్ మండలాలు. సెప్టెంబర్ 8: జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, నవాబ్‌పేట, గండీడ్, మహమ్మదాబాద్ మండలాలు. సెప్టెంబర్ 9: మహబూబ్‌నగర్ పట్టణం, మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం, హన్వాడ మండలాలు.

**తప్పనిసరిగా తీసుకురావాల్సిన పత్రాలు:**

శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు రెండు పాస్‌పోర్టు పరిమాణం ఫొటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కనీసం 40 శాతం వైకల్యం ఉన్నట్లు పేర్కొన్న వైకల్య ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, విద్యార్థి ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. వైకల్య ధ్రువీకరణ పత్రం లేని పిల్లలు ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయుడు లేదా మండల విద్యాధికారి ధ్రువీకరణతో తీసుకురావచ్చని తెలిపారు. రేషన్ కార్డులో కుటుంబ ఆదాయం పేర్కొని ఉంటే ప్రత్యేకంగా ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.




**అర్హులైన విద్యార్థులను శిబిరాలకు పంపాలి:**

తమ పరిధిలోని సహాయక పరికరాలు అవసరమైన గుర్తించబడిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, సంబంధిత సమ్మిళిత విద్యా వనరుల ఉపాధ్యాయులను నిర్ణీత తేదీల్లో శిబిరాలకు తప్పనిసరిగా హాజరయ్యేలా మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. శిబిరాలు విజయవంతంగా నిర్వహించేందుకు సమ్మిళిత విద్యా సమన్వయకర్త సుధాకర్ రెడ్డితో పాటు భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ బృందం అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.

# గురువుల సేవలకు ఘన సత్కారం

## విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన

## 69 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 69 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, వారిలో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా ఇతర ఉపాధ్యాయుల్లోనూ మరింత స్ఫూర్తి, ఉత్సాహం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విష్ణు, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకురాలు అనురాధ, సహాయ పర్యవేక్షణ అధికారి దుంకుడు శ్రీనివాస్, ముఖ్య పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి అస్నా ఖాద్రి, జిల్లా సమగ్ర శిక్షణ అధికారి షంషేర్, పర్యవేక్షకులు మురళీమోహన్ తో పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**గద్వాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి శనివారం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కిష్టాచారి,మద్వాచారి,ఈఓ ఎం.రాజేశ్వరశర్మ,ఆలయ చైర్మన్ సి.గిరిరావు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం న్యాయమూర్తి స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ విశిష్టత,చారిత్రక ప్రాధాన్యతను జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది భీమ్‌సేన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

## - ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంజీ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఉపాధ్యాయులను గౌరవించడం స్వచ్ఛంద సంస్థ గుర్తించి సన్మానం చేయడం చాలా సంతోషకరమని అన్నారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యత బాల కార్మికులు , బాల్య వివాహాలు, అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక వేధింపులు, తదితర విషయాలపై గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తుందని కొనియాడారు. పాఠశాలలో డ్రాపోర్టు పిల్లలకు ఇంట్లో దగ్గరికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని స్కూల్ కి వచ్చే విధంగా చేస్తున్నారు. అదేవిధంగా ముందుగానే బాల్య వివాహం చేసుకోరాదని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ. గ్రామపంచాయతీలలో బాలల సౌరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి అన్ని శాఖలతో చర్చించడం జరుగుతుంది. గ్రామంలో ఎక్కడ కూడా బాల్య వివాహ రహిత గ్రామంగా ఇదే విధంగా గ్రామస్థాయిలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. ఇదేగాక గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. పిల్లలు ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు తీసుకు వెళ్ళకుండా వారిని స్థానికంగా ఉన్న పాఠశాలలో లేదా హాస్టల్లో వసతి కల్పించి విద్యలు అందించే దిశగా కృషి చేస్తున్నారు. ఎంతోమంది గ్రామీణ ప్రాంతాలలో వెనుకబడిన పిల్లలకు రక్షణగా ఉంటూ వారికి పై చదువుల కోసం వివిధ వసతి గృహాలలో చేర్పించి విద్య లో ముందుకు వెళ్లే విధంగా కృషి చేస్తున్నారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రజలకు ఆకట్టుకుంటున్నాయి. అందులో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులను గౌరవించడం కోసం కోనేరు సంస్థ ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సత్కరించడం చాలా సంతోషమని ప్రధానోపాధ్యాయులు రామ్ జి నాయక్ తెలిపారు. ఒక్కొక్క ఉపాధ్యాయులకు బోకే ఇస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాజా సలాం, ఉపాధ్యాయ బృందం ఆనంద్ ప్రసాద్, ప్రణీత ,స్వర్ణలత సత్యనారాయణ శీను  ఆనంద్ బాబు లక్ష్మణ్ వేణుగోపాల్ రవిశంకర్ సంధ్యారాణి విజయ గోపాల్ రెడ్డి అజిత్ బేగం లిఖిత్ బేగం ఆఫ్రి బేగం శివ కుమార్, శిరీష పి ఈ టి, నాగేంద్రం, రజిత వంశీ జ్యోతి గాన్సిరాం రాథో, కాజా సలీం, తదితరులు పాల్గొన్నారు






# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి - ఎస్సై జె నరేష్

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో వీపనగండ్ల మండలానికి చెందిన గణేష్ మండపాల నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు సూచనలు, సలహాలు అందించారు ఎస్సై దినోత్సవం.ఈ సందర్భంగా ఎస్సై జె నరేష్ కుమార్ మాట్లాడుతూ,,, ఎవరూ రోడ్లపై గణేష్ మండపాలను ఏర్పాటు చేయరాదని సూచించారు.వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే ప్రతి మండప నిర్వాహకుడు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# కృష్ణమ్మ ఒడిలో భానుడి ముచ్చటైన మజిలీ

చిన్నంబావి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో కృష్ణానది తీరాన శనివారం సాయంత్రం ప్రకృతి తన అందాలను ఆవిష్కరించింది. ఉదయం నుంచి భగభగ మండుతూ భూమిని వేడెక్కించిన భానుడు.. సాయంత్రం వేళ తన ప్రతాపాన్ని తగ్గించి, అస్తమిస్తూ కృష్ణమ్మ ఒడిలో సేదతీరుతున్నట్లుగా కనువిందు చేశాడు.రోజంతా ఆకాశంలో సాగిన తన ప్రయాణానికి వీడ్కోలు పలుకుతూ ఎర్రటి కిరణాలను కృష్ణానది జలాలపై వెదజల్లుతూ అస్తమించిన సూర్యుడు.. ప్రకృతి ప్రియులను మంత్రముగ్ధులను చేశాడు. పచ్చని పంట పొలాలు, ప్రశాంతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ, ఎర్రటి వర్ణంతో మెరిసిన ఆకాశం.. వీటన్నింటి నడుమ భానుడి అస్తమయం చూపరులకు కనువిందు చేసింది.కృష్ణమ్మ ఒడిలో ఒదిగిన భానుడి ఈ సుందర దృశ్యం.. పెద్దమారూర్ పరిసరాల్లో ప్రకృతి ప్రేమికులకు కనుల పండువగా మారింది.ఈ అందమైన దృశ్యాన్ని అనుకలి శివ రాముడు టీచర్ తమ కెమెరాల్లో బంధించారు.



# మార్నింగ్ వాక్ తో సమస్యల పరిష్కారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మార్నింగ్ వాక్ కార్యక్రమంలో స్థానిక సమస్యలపై గ్రామంలో కలిగా తిరుగుతూ, గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మౌలిక సమస్యలైన, డ్రైనేజ్ వ్యవస్థ ఇత రతర సమస్యలపై అడిగి తెలుసుకుని గ్రామంలో ఏ సమస్యలు ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారాన్నిపై ప్రత్యేక దృష్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేనయ్య, నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు..





# బ్రహ్మోస్ పరిశ్రమకు భూసేకరణపై కసరత్తు

- చౌదర్‌పల్లిలో భూముల పరిహారంపై రైతులతో నెగోషియేషన్ కమిటీ చర్చలు
- రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):




మహబూబ్‌నగర్ జిల్లా చౌదర్‌పల్లి గ్రామంలో టీజీఐఐసీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ క్షిపణి తయారీ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో మరో కీలక ముందడుగు పడింది. భూసేకరణకు సంబంధించి రైతులతో చర్చించేందుకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నెగోషియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షతన జరిగిన సమావేశంలో చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రైతులతో భూసేకరణకు సంబంధించిన పలు అంశాలపై కమిటీ చర్చించింది. ముఖ్యంగా సేకరించనున్న భూములకు చెల్లించాల్సిన పరిహారం, భూమి విలువ, భూసేకరణ ప్రక్రియ తదితర అంశాలపై రైతులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియ, పరిహారం నిర్ణయానికి సంబంధించిన అంశాలను రైతులకు అధికారులు వివరించారు. భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ చర్చల ద్వారా ముందుకు సాగేందుకు నెగోషియేషన్ కమిటీ చర్యలు చేపట్టింది. చౌదర్‌పల్లిలో బ్రహ్మోస్ క్షిపణి తయారీ పరిశ్రమ ఏర్పాటు నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియకు ప్రాధాన్యం సంతరించుకుంది. పరిశ్రమ ఏర్పాటుతో ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉండటంతో భూసేకరణపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీఓ నవీన్, టీజీఐఐసీ అధికారులు, చౌదర్‌పల్లి గ్రామ పెద్దలు, భూసేకరణకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# హామీలు ఎక్కడ..? వెయ్యి రోజుల పాలనపై విద్యార్థుల గర్జన!

## - కొత్తకోటలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ విద్యార్థి ర్యాలీ

## - హామీల అమలుకు బీఆర్ఎస్ డిమాండ్









**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్లపైకి వచ్చిన విద్యార్థులతో కలిసి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆల ప్రీతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ధర్నాలో ప్రభుత్వ తీరుపై వారు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

### ‘వెయ్యి రోజులు గడిచినా హామీలు ఎక్కడ..?’

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలు, విద్యార్థులు మరచిపోలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆయన ఆరోపించారు.“వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు పూర్తయినా హామీల అమలులో విఫలమైంది. హామీలు అమలు చేయకుండా వెయ్యి రోజుల పాలనను సంబరాలుగా జరుపుకోవడం ప్రజలను అవమానించడమే” అని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు, ఐదు లక్షల భరోసా కార్డు వంటి హామీల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ‘హామీలపై ప్రజల్లోకి వెళ్తాం’

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ర్యాలీలు, ధర్నాలకు ప్రజల నుంచి స్పందన వస్తోందని, ఇది ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తికి నిదర్శనమని అన్నారు. ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కొత్తకోటలో విద్యార్థుల భారీ ర్యాలీతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలు రాజకీయంగా వేడి పెంచాయి.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై శంకర్ నాయక్ ధ్వజం

- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో గండీడ్‌కు ఒరిగిందేమిటి? - ప్రజలు అవకాశం ఇచ్చారు.. పనులు చేయండి, సంబరాలు కాదు! హామీలు అమలు చేయండి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్

**గండీడ్:**

ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగిస్తే అభివృద్ధి చేసి చూపించాలి కానీ, వెయ్యి రోజుల పాలన అంటూ సంబరాలు చేసుకోవడం ఎందుకని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనలో గండీడ్ మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు, సాగునీరు, పెట్టుబడుల విషయంలో రైతులకు ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని శంకర్ నాయక్ ప్రశ్నించారు. రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టి, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్లలో వివక్ష ఎందుకు?ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ప్రభుత్వం ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని శంకర్ నాయక్ అన్నారు. ఇల్లు లేని పేదలందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు.గండీడ్‌ను వికారాబాద్‌లో కలుపుతారా? చార్మినార్ జోన్‌లోకి తీసుకెళ్తారా?గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలుపుతామని, చార్మినార్ జోన్‌లోకి తీసుకెళ్తామని గతంలో ఇచ్చిన మాట ఏమైందని శంకర్ నాయక్ ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.అధికార పార్టీకి చెందిన సర్పంచులకు ఒక విధంగా, ఇతర పార్టీలకు చెందిన సర్పంచులకు మరో విధంగా నిధులు, అభివృద్ధి పనుల విషయంలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో రాజకీయ వివక్షకు తావులేకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.శంకుస్థాపనలు కాదు.. పనులు పూర్తి చేయాలిమండలంలో శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని శంకర్ నాయక్ అన్నారు. శంకుస్థాపనలతో ప్రజలను మభ్యపెట్టకుండా పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు.నకిలీ ఎరువులపై ఉక్కుపాదం.. నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలిగండీడ్ మండలంలో నకిలీ ఎరువులు పెద్ద మొత్తంలో బయటపడుతున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని శంకర్ నాయక్ అన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుని, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధికేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు అందిస్తోందని శంకర్ నాయక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు, పథకాలను రాజకీయ వివక్ష లేకుండా స్థానిక సంస్థలకు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, గృహ నిర్మాణం తదితర రంగాల్లో కేంద్ర పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు.ఎన్నికల హామీలు ఎక్కడ?కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన లెక్క చెప్పాలని శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వెయ్యి రోజుల సంబరాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు.“ప్రజలు అవకాశం ఇచ్చారు.. ప్రజల కోసం పనిచేయండి.



అభివృద్ధి చేస్తే సంబరాలు ప్రజలే చేసుకుంటారు. పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం కాదు.. ముందుగా గండీడ్ మండల ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలి” అని శంకర్ నాయక్ అన్నారు.గండీడ్ మండల అభివృద్ధి, రైతులు, విద్యార్థులు, పేదలు, గ్రామాల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్ స్పష్టం చేశారు.

# నర్వలో ఘనంగా పాలవుట్ల ఉత్సవాలు

**నర్వ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద శనివారం సాయంత్రం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పాలవుట్లను పగులగొట్టారు, తరాలుగా ఆనవాయితీగా వస్తున్నా శ్రీకృష్ణ దేవాలయం ముందు ఉన్న భారీస్తూ పానికి నిర్వాహకులు వేలాడదీసిన. వెన్న ముద్దలను అందుకోవడానికి భారీ స్తూపానికి జిగురు రాసిన భారీ స్తూపాన్ని గొల్ల యువకులు అష్ట కష్టాలు పడి పాకుతూ ఎట్టకేలకు చివరలో వేలాడదీసిన గురికుండలను ముందుగా కింది నుంచి కర్రలతో పగులగొట్టి ఆ స్తూపాన్ని పాకి పోయి పైన ఉన్న మూడు పూలను అందుకుంటారు, ఈ దృశ్యాలను చూడటానికి మండలంలోని గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి తిలకిస్తారు, ఈ ప్రాంతంలో ఈ పండుగ ప్రసిద్ధిగాంచినదిగా మండల ప్రజలు ఆసక్తిగా చూస్తారు, ఈ ఉత్సవాలలో నిర్వాహకులు గూగుల్ రవికుమార్ వేణుగోపాల్ గ్రామస్తులు, వైశ్యుల సహకారాలతో ప్రతి సంవత్సరము ఘనంగా జరుపుకుంటారు





# పాలమూరులో ‘భూకైలాస్’“

## - వక్ఫ్, కౌలు భూములపై దళారుల కన్ను!
## - సర్వే నంబర్ మారితే భూమి స్వరూపమే మారిపోతుందా.? ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్లు చేసి అమ్ముతున్నారని ఆరోపణ..!!
## - మట్టి తవ్వకాలు.. టిప్పర్ల పరుగులు.. ప్రభుత్వ ఖజానాకు గండి..?
## - కలెక్టర్ ఆదేశాలకూ బెఖాతార్? రెవెన్యూ, మైనింగ్, మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖలపై అనుమానాలు



**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
పాలమూరు పట్టణ పరిధిలో భూముల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ, వక్ఫ్ బోర్డ్ , కౌలు రైతుల భూముల హక్కులు, సర్వే నంబర్లలో మార్పులు, అక్రమ మట్టి తవ్వకాలు, ప్లాట్లుగా అభివృద్ధి, రిజిస్ట్రేషన్లపై వరుసగా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం కళ్ల ముందే భూముల రూపురేఖలు మారుతున్నాయా.? లేక అధికారుల పర్యవేక్షణ లోపమే అక్రమార్కులకు అండగా మారిందా.? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ముఖ్యంగా కొత్తచెరువు సమీపంలోని సర్వే నంబర్ 1053 పరిధిలో సుమారు 150 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులు, భూ వినియోగ మార్పులు, ప్లాట్ల అభివృద్ధిపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఫిర్యాదుదారు బింగి వెంకటయ్య అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.

### 994 పేరుతో 1053లో ఆట..?

ఫిర్యాదుదారుల ఆరోపణల ప్రకారం.. ఒక సర్వే నంబర్‌కు సంబంధించిన అనుమతులు లేదా పత్రాలను చూపిస్తూ, వాస్తవంగా మరో సర్వే నంబర్ పరిధిలో పనులు చేపడుతున్నారన్న అనుమానాలు ఉన్నాయి. సర్వే నంబర్ 994 పేరుతో 1053లో భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు నిజమైతే.. భూమి హక్కులు, రెవెన్యూ రికార్డులు, లేఅవుట్ అనుమతులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, భూ వినియోగ మార్పులు వంటి అంశాలపై సమగ్ర దర్యాప్తు తప్పనిసరి.ఒక సర్వే నంబర్ భూమిని మరో సర్వే నంబర్ పేరుతో ఎలా విక్రయించగలిగారు.? రిజిస్ట్రేషన్ సమయంలో సంబంధిత శాఖల రికార్డుల పరిశీలన జరిగిందా.?లేఅవుట్ అనుమతులు ఉన్నాయా.?అన్న ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలే సమాధానం చెప్పాలి.

### మట్టి తవ్వి.. భూమి చదును చేసి.. ప్లాట్ల వ్యాపారం.?

సర్వే నంబర్ 1053 పరిధిలో ఇప్పటికే సుమారు 10 ఎకరాల మేర మట్టి తవ్వి తరలించినట్లు ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే వేల క్యూబిక్ మీటర్ల మట్టిని టిప్పర్ల ద్వారా తరలించారని, దాని విలువ సుమారు రూ.25 లక్షల వరకు ఉండొచ్చని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. మట్టి తొలగించిన తర్వాత భూమిని చదును చేసి ప్లాట్లుగా అభివృద్ధి చేస్తున్నారన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు కూడా చేపడుతున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. “మొదట మట్టి తవ్వకం.. తర్వాత భూమి చదును.. ఆపై ప్లాట్లు.. చివరకు రిజిస్ట్రేషన్లు!“ ఇదే జరిగితే ఇది సాధారణ భూ వివాదం కాకుండా ప్రభుత్వ ఆదాయం, భూ హక్కులు, పట్టణ ప్రణాళిక నిబంధనలకు సంబంధించిన తీవ్రమైన అంశంగా మారుతుంది.

### టిప్పర్ల రాకపోకలు.. రాయల్టీ ఎక్కడ.?

అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిగితే ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ, జరిమానాలు తదితర ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉంది. రోజుకు ఎన్ని టిప్పర్లు మట్టి తరలిస్తున్నాయి? ఒక్కో టిప్పర్‌లో ఎంత మట్టి వెళ్తోంది?మట్టి ఎక్కడికి తరలిస్తున్నారు?తవ్వకాలకు మైనింగ్ అనుమతులు ఉన్నాయా? రవాణాకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి ఎంత రాయల్టీ చెల్లించారు? ఈ ప్రశ్నలకు మైనింగ్ శాఖ క్షేత్రస్థాయి తనిఖీ చేసి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### వక్ఫ్ భూముల వివాదం.. హైకోర్టు ఆదేశాలున్నాయంటున్న పట్టాదారులు:

సర్వే నంబర్ 1053లో తమ కుటుంబానికి 1954 నుంచి కాస్తు పట్టాదారుగా భూమి ఉందని బింగి వెంకటయ్య పేర్కొంటున్నారు. అదే భూమిపై వక్ఫ్ బోర్డుకు సంబంధించిన వివాదం ఉందని, ఈ అంశంపై హైకోర్టులో కేసు నంబర్ 15746/2006లో న్యాయపరమైన వివాదం కొనసాగిందని ఆయన చెబుతున్నారు. తమకు సంబంధించిన సుమారు 20 ఎకరాల భూమిపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పాస్‌బుక్కులు జారీ చేయాలని ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 1053లో ప్రస్తుతం జరుగుతున్న మట్టి తవ్వకాలు, భూ వినియోగ మార్పులు, ప్లాట్ల అభివృద్ధి, నిర్మాణాలపై రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులు, వక్ఫ్ రికార్డులను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### కలెక్టర్ ఆదేశాలు.. క్షేత్రస్థాయిలో చర్యలు ఎక్కడ.?

ఈ వ్యవహారంపై బింగి వెంకటయ్య జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫైల్ నంబర్ 0013/2026 కింద విచారణ చేపట్టాలని ఆర్డీవో, పట్టణ తహసీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆదేశాలు జారీ అయి సుమారు 15 రోజులు గడిచినా ఇప్పటివరకు క్షేత్రస్థాయి విచారణ జరగలేదని, మట్టి తరలింపు కొనసాగుతోందని ఆయన ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలు ఉన్నా క్షేత్రస్థాయి అధికారులు ఎందుకు కదలడం లేదు? విచారణకు ఆదేశించిన ఫైల్ ఎక్కడ ఆగిపోయింది?భూమిలో జరుగుతున్న కార్యకలాపాలపై తక్షణమే స్టేటస్ రిపోర్ట్ ఎందుకు తీసుకోలేదు? ఈ ప్రశ్నలకు అధికారుల సమాధానం అవసరం.

### పేదలపై నిబంధనలు.. పెద్దలపై మౌనం..?

సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా అనుమతులు, నిబంధనలు అంటూ అధికారులు వెంటనే ఆగమేఘాల మీద చర్యలకు దిగుతారు. మరి భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు, టిప్పర్ల రాకపోకలు, ప్లాట్ల అభివృద్ధి జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై అదే వేగం ఎందుకు కనిపించడం లేదన్నది స్థానికుల ప్రశ్న. “పేదవాడి గుడిసెకు నోటీసు.. పెద్దల భూకబ్జాలకు నిశ్శబ్దమా?“ అనే విమర్శలు వినిపిస్తున్నాయి.అయితే ఎవరైనా అధికారులు అక్రమాలకు సహకరించారనే ఆరోపణలు ప్రస్తుతం నిర్ధారణ కాలేదు. “అధికారుల అండదండలు”, “మామూళ్ల వ్యవహారం” వంటి ఆరోపణలపై ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. సంబంధిత శాఖలు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే వాస్తవాలు తేలే అవకాశం ఉంది. శాఖల సమన్వయం లేకపోతే.. భూమి మాయమే! ఈ వ్యవహారంలో నాలుగు శాఖల పాత్ర కీలకం.

### రెవెన్యూ శాఖ భూమి హక్కులు, సర్వే నంబర్లు, రికార్డులు, పట్టాదారు వివరాలు పరిశీలించాలి.

మైనింగ్ శాఖ మట్టి తవ్వకాలకు అనుమతులు, తవ్విన మట్టి పరిమాణం, రాయల్టీ, రవాణా వివరాలను పరిశీలించాలి.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ శాఖ లేఅవుట్, భూ వినియోగ మార్పు, నిర్మాణ అనుమతులను తనిఖీ చేయాలి.రిజిస్ట్రేషన్ శాఖ సంబంధిత సర్వే నంబర్లలో జరిగిన రిజిస్ట్రేషన్లు, పత్రాల ఆధారాలు, నిషేధిత/వివాదాస్పద భూముల వివరాలను పరిశీలించాలి.ఈ నాలుగు శాఖలు కలిసి సంయుక్త క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహిస్తే అసలు కథ బయటపడే అవకాశం ఉంది.

### ‘భూకైలాస్’ వెనుక “బడా బాస్“ ఎవరు..?

భూమి ఎవరిది అన్నది రెవెన్యూ రికార్డులు చెబుతాయి. మట్టి ఎవరు తవ్వారన్నది టిప్పర్ల కదలికలు చెబుతాయి. రాయల్టీ చెల్లించారా లేదా అన్నది మైనింగ్ రికార్డులు చెబుతాయి. ప్లాట్లు ఎలా పుట్టాయన్నది టౌన్ ప్లానింగ్ ఫైళ్లు చెబుతాయి. రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయన్నది సబ్ రిజిస్ట్రార్ రికార్డులు చెబుతాయి. అందుకే ఇప్పుడు కావాల్సింది మాటల విచారణ కాదు.. రికార్డుల విచారణ.సర్వే నంబర్ 1053పై సమగ్ర సర్వే నిర్వహించి, భూమి వాస్తవ స్వరూపాన్ని తేల్చాలి. హైకోర్టు ఆదేశాలు, వక్ఫ్ బోర్డు రికార్డులు, రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్కులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, మైనింగ్ అనుమతులు, మట్టి రవాణా వివరాలు, లేఅవుట్ అనుమతులను ఒకేసారి పరిశీలించాలి. ప్రభుత్వ భూమి అయితే కాపాడాలి.. వక్ఫ్ భూమి అయితే పరిరక్షించాలి.. పట్టా భూమి అయితే హక్కుదారుల హక్కులను రక్షించాలి. ఏ భూమి అయినా దళారుల దందాకు బలికాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంది. ఇప్పటికైనా కలెక్టర్ కుష్బూ గుప్త ఆదేశాలు కాగితాలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో అమలవుతాయా? పాలమూరు ప్రజలు ఎదురుచూస్తున్నది ఒక్కటే“భూమి ఎవరిది? మట్టి ఎవరు తవ్వారు? ప్లాట్లు ఎవరు వేశారు? రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ప్రభుత్వానికి ఎంత నష్టం?” ఈ ఐదు ప్రశ్నలకు అధికారిక సమాధానం వస్తే.. పాలమూరు ‘భూకైలాస్’ వెనుక దాగి ఉన్న అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# విద్యతోనే బలమైన భవిష్యత్‌కు పునాది

## - ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం.. విద్యార్థుల ప్రతిభకు సాంకేతికతను జోడిస్తున్నాం

## - 69 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి బ్యూరో ):**

భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు అనేక సంస్కరణలు చేపడుతోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఇందుకోసం భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 69 మందికి పురస్కారాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### విద్యతో పాటు విలువలు నేర్పాలి:

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు అనేక రకాల దృష్టి మళ్లించే అంశాలకు గురవుతున్నారని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. విద్యాబుద్ధులు చెప్పడంతో పాటు విద్యార్థుల్లో మంచి సంస్కారం, విలువలు పెంపొందించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో చోటుచేసుకుంటున్న ప్రతికూల పరిణామాలను అరికట్టి మంచి పౌర సమాజాన్ని నిర్మించగల శక్తి ఉపాధ్యాయులకు ఉందని పేర్కొన్నారు.

### డిజిటల్ విద్యకు పెద్దపీట:

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్యారంగంలో అనేక ప్రయోగాత్మక కార్యక్రమాలను చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. డిజిటల్ లెర్నింగ్, టెక్స్ట్ బుక్స్, స్టూడియో, 3డీ యానిమేషన్ల ద్వారా విద్యార్థులకు పాఠాలను సులభంగా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. డిజిటల్ బోర్డులను సమర్థవంతంగా వినియోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

### 100 పాఠశాలల్లో విద్యా వాలంటీర్లు:

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని 100 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించి విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే 30 పాఠశాలల్లో 35 మంది విద్యా వాలంటీర్లను నియమించగా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### విద్యార్థుల ప్రతిభకు ఏఐతో దిశానిర్దేశం:

విద్యార్థులకు కేవలం మార్కులు, ఉత్తీర్ణత సాధించడం మాత్రమే లక్ష్యం కాదని ఎమ్మెల్యే అన్నారు. వారి సామర్థ్యాలు, ఆసక్తులు, బలాలు, బలహీనతలను గుర్తించి భవిష్యత్తులో సరైన దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించే ప్రయోగాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సాంకేతిక డేటా ఆధారంగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వారి బలాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు



బలహీనతలను అధిగమించేలా మార్గనిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు.

### మహబూబ్‌నగర్‌ను విద్యలో అగ్రస్థానంలో నిలపాలి:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, విద్యార్థుల్లో ప్రతిభకు ఏమాత్రం లోటు లేదని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా విద్యారంగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, సంస్కృతి, సృజనాత్మకత, విలువల పరంగా కూడా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలను ప్రభుత్వం అత్యంత గౌరవంగా చూస్తోందన్నారు.

### సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లే వివిధ రంగాల్లో నిపుణులు, అధికారులు, వైద్యులు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు తయారవుతున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజూ 30 నుంచి 40 మంది విద్యార్థులకు ఓర్పుతో బోధిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేడ

# గురువులే సమాజానికి మార్గదర్శకులు

## - గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం.. జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం పరిధిలోని పోలీస్ లైన్ హైస్కూల్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ జానకి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించి వారి జీవితానికి సరైన దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఒక విద్యార్థిని మంచి పౌరుడిగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. గురువు అందించే మార్గదర్శకత్వం విద్యార్థి జీవితంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, అందుకే గురువులను గౌరవించడం మన సంస్కృతిలో విశిష్టమైన సంప్రదాయమని తెలిపారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వారిని సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**సైబర్ మోసాలపై అవగాహన :**

అనంతరం ఎస్పీ జానకి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి పేరుతో జరిగే మోసాలు, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, పాఠశాల ప్రధాన అధ్యాపకులు మహమ్మద్ సజీద్ హుస్సేన్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఉత్తమ ఉపాధ్యాయురాలు జ్యోతికి సన్మానం

**వనపర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి):**

సమాజ పురోగతిలో, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే.. మదనపురం మండలం దుప్పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.జ్యోతిని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సేవలను అభినందించారు. విద్యారంగానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాంత అభివృద్ధి.. పార్టీ బలోపేతంపై కీలక చర్చ

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప

**గండీడ్.**

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప గారు సెప్టెంబర్ 4న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోర్ల సౌకర్యం కల్పించడంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చూపుతున్న చొరవను డా. వెన్న ఈశ్వరప్ప అభినందించారు.ప్రజల అవసరాలను గుర్తించి ఎంపీ నిధులతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తాగునీరు, మౌలిక వసతులు, గ్రామీణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి డా. వెన్న ఈశ్వరప్ప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని



# రాజీ మార్గమే రాజమార్గం

## - లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

## - కక్షిదారులపై ఒత్తిడి లేకుండా చట్టబద్ధంగా కౌన్సిలింగ్ చేయాలి : జిల్లా ఎస్పీ జానకి







**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని చట్టపరంగా పరిష్కరించదగిన కేసులను సత్వరంగా పరిష్కరించేలా పోలీసు అధికారులు, కోర్టు లైజన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో వీలైనంత ఎక్కువ కేసులను చట్టపరమైన నిబంధనలకు లోబడి రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అనుకూలమైన కేసులను ముందుగానే గుర్తించి, ఆయా కేసుల్లోని కక్షిదారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇరుపక్షాల అంగీకారం, చట్టపరమైన అవకాశం ఉన్న సందర్భాల్లో మాత్రమే రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

### కేసులు కొనసాగితే కుటుంబాలపైనా ప్రభావం:

కేసులు సంవత్సరాల తరబడి కోర్టుల్లో కొనసాగడం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు, శ్రమ వృథా కావడంతో పాటు కుటుంబ సభ్యులపై కూడా మానసిక ఒత్తిడి పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. చిన్నచిన్న వివాదాల కారణంగా ఒకే గ్రామంలో లేదా ప్రాంతంలో నివసించే వ్యక్తులు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ పరస్పర కక్షలను పెంచుకోవడం వల్ల ఆ ప్రభావం కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలపై పడే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో ఈ కక్షలు మరిన్ని వివాదాలకు దారితీయకుండా సాధ్యమైన చోట 'రాజీ మార్గమే రాజమార్గం' అనే విషయాన్ని కక్షిదారులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. కేసు కొనసాగడం వల్ల కలిగే ఆర్థిక భారం, సమయం, శ్రమ, మానసిక ఒత్తిడి గురించి కక్షిదారులకు వివరించాలని, కోర్టు కేసుల కారణంగా కుటుంబ, సామాజిక సంబంధాలు దెబ్బతినే అవకాశాలను తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చిన్న వివాదాలు దీర్ఘకాలిక కక్షలకు దారితీయకుండా సామరస్యపూర్వక పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. చట్టపరంగా రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరుపక్షాల అంగీకారంతో లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం పొందే అవకాశాన్ని వారికి తెలియజేయాలన్నారు.

### ఒత్తిడితో కాదు.. స్వచ్ఛంద పరిష్కారమే లక్ష్యం:

కక్షిదారులపై ఎలాంటి ఒత్తిడి, బలవంతం చేయకుండా పూర్తి విషయాలను వివరించి, వారు స్వచ్ఛందంగా, చట్టబద్ధంగా పరిష్కారానికి ముందుకు వచ్చేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరువర్గాల మధ్య సఖ్యత ఏర్పడిన కేసుల్లో ఆలస్యం చేయకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కేసుల స్థితిగతులు, కోర్టు పరిధి, రాజీకి ఉన్న చట్టపరమైన అవకాశాలను పరిశీలించి సంబంధిత న్యాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. "ఒక కేసు ముగియడం అంటే కేవలం ఒక ఫైల్‌ను మూసివేయడం కాదు.. రెండు కుటుంబాల మధ్య ఉన్న వివాదానికి శాశ్వత పరిష్కారం చూపించడం. చట్టపరంగా అవకాశం ఉన్న ప్రతి కేసులో ఇరుపక్షాలకు ప్రయోజనం కలిగే విధంగా సమర్థవంతమైన కౌన్సిలింగ్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి" అని ఎస్పీ అధికారులకు సూచించారు.

### పెండింగ్ కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ:

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. చార్జిషీట్‌ల దాఖలు, సమన్లు, వారెంట్ల అమలు, సాక్షుల హాజరు, కోర్టు ప్రొసీడింగ్స్ తదితర అంశాల్లో సంబంధిత కోర్టు సిబ్బందితో సమన్వయం చేసుకుని కేసుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తు నుంచి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, న్యాయస్థానాల్లో కేసుల సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా చట్టపరంగా పరిష్కరించదగిన కేసులను సత్వరంగా పరిష్కరించి, కక్షిదారులకు సమయం, ధనం, శ్రమ ఆదా చేయడంతో పాటు సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ జానకి, పిలుపునిచ్చారు.

## గురువులను ఘనంగా సన్మానించిన ఈశ్వరయ్య గౌడ్

## వెన్నాచేడు సత్యసాయి సేవా మందిరంలో ఘనంగా గురుపూజ దినోత్సవ వేడుకలు

**గండీడ్:**

గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించుకుని గండీడ్ మండలం వెన్నాచేడు గ్రామంలోని సత్యసాయి సేవా మందిరంలో గురువులను ఘనంగా సన్మానించారు. మండల మాజీ వైస్ ఎంపీపీ, గండీడ్ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఈశ్వరయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం గురువులు ఈశ్వరయ్య గౌడ్ దంపతులను కూడా సత్కరించి, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య గౌడ్ మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల పాత్ర ఎంతో గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచే గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గురువులు అందించే జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ జీవితాంతం మనకు మార్గనిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. సత్యసాయి సేవా మందిరంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురువులు, సేవా మందిర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొని గురుపూజ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



# డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎంపికలో ‘పారదర్శకత’ ప్రామాణికం!



## - అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల మేరకు న్యాయం చేయాలి

## - అధికారులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

రెండు పడకల గదుల ఇళ్ల (2బిహెచ్‌కె) పథకం కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కచ్చితత్వంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గృహనిర్మాణ శాఖ పీడీ ఉపేందర్ రెడ్డి, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2బిహెచ్‌కె ఇళ్ల కోసం చేపడుతున్న లబ్ధిదారుల గుర్తింపు, ధృవీకరణ, ఎంపిక ప్రక్రియ పురోగతిని ఆయన సమీక్షించారు. ఇప్పటికే నిర్వహించిన లబ్ధిదారుల ధృవీకరణ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న మధుసూదన్ నాయక్.. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని సూచించారు.

### కాలపరిమితిలోగా ప్రక్రియ పూర్తి చేయాలి

లబ్ధిదారుల ధృవీకరణ, ఎంపిక ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పాటిస్తూ ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.

# రాముడి ఘనత.. కొప్పునూరుకు గర్వకారణం

## - ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కారం.. చిన్ననాటి మిత్రుడికి తెలుగు మధు అభినందనలు

**చిన్నంబావి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)**





విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఉపాధ్యాయ వృత్తికి అంకితమై, విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన కొప్పునూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రాముడుకు వనపర్తి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఎమ్మెల్యే మెగా రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న సందర్భంగా 199394 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన ఆయన చిన్ననాటి మిత్రుడు, శ్రేయోభిలాషి తెలుగు మధు హర్షం వ్యక్తం చేస్తూ రాముడికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.చిన్ననాటి నుంచి తనతో కలిసి చదువుకున్న మిత్రుడు రాముడు ఉపాధ్యాయుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ప్రతిష్ఠాత్మకమైన అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలుగు మధు పేర్కొన్నారు. రాముడికి దక్కిన ఈ గౌరవం ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా కొప్పునూరు గ్రామానికి, 199394 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులందరికీ గర్వకారణమని అన్నారు.విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు మానవీయ విలువలను పెంపొందిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న రాముడి సేవలకు లభించిన గుర్తింపే ఈ అవార్డు అని తెలుగు మధు కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిపై ఆయనకున్న నిబద్ధత, అంకితభావం అభినందనీయమన్నారు.జిల్లాస్థాయిలో లభించిన ఈ గౌరవం రాముడి విజయ ప్రస్థానంలో తొలి మైలురాయి కావాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నతంగా ఎదిగి కొప్పునూరు పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగేలా చేయాలని, భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సైతం అందుకొని గ్రామానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని తెలుగు మధు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రాముడి సేవా ప్రస్థానం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన బోధన ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ 199394 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులందరి తరపున, తన తరపున మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## - ప్రతి గణేష్ మండపంలో సైబర్ అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై జరిగిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన వినాయక చవితి ప్రత్యేక సైబర్ అవగాహన పోస్టర్‌ను కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అపరిచిత లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ ప్రకటనలు, ఇతర ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించే అవకాశం ఉన్నందున, ఈ వేదికలను సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో విడుదల చేసిన సైబర్ భద్రతా సూచనల పోస్టర్లను జిల్లాలోని ప్రతి గణేష్ మండపంలో ఏర్పాటు చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు.ప్రతి మండపంలో పోస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సైబర్ మోసాలపై అవగాహన పెరిగి, ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

### కలెక్టర్ కార్యాలయంలో మొక్కలు నాటిన కలెక్టర్, ఎస్పీ:

అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, ఇతర అధికారులు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్ఓ ఏ.నిర్మలతో పాటు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కూడా మొక్కలు నాటారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడంతో పాటు ప్రజల భద్రత, సైబర్ భద్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్, ఎస్పీ కోరారు. “శాంతియుత వినాయక చవితి సైబర్ సురక్షిత సమాజం పచ్చని పర్యావరణం” లక్ష్యంగా అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.



# ప్రశాంత వినాయక చవితికి పకడ్బందీ ఏర్పాట్లు

## - అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు పూర్తి చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## - నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించాలి: ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రత, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు.మహబూబ్‌నగర్‌లో ప్రతి ఏడాది సుమారు 350 గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు కలెక్టర్‌కు తెలిపారు. మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు, నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లు, తగినంత లైటింగ్, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని వారు కోరారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. శోభాయాత్ర మార్గాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని, రహదారుల్లోని గుంతలను పూడ్చి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, విగ్రహాల తరలింపునకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేయాలని విద్యుత్, ఆర్అండ్‌బీ, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.గణేష్ మండపాల వద్ద తొమ్మిది రోజుల పాటు నిరంతర పారిశుధ్య చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు మండపాల నిర్వాహకులు అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్లు, కార్బన్ డయాక్సైడ్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు. మండపాలను పోలీసులు, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు ముందుగానే తనిఖీ చేసి నిర్వాహకులకు భద్రతా సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

**నిమజ్జన పాయింట్ల వద్ద వైద్య సదుపాయాలు :**

నిమజ్జన పాయింట్ల వద్ద ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, తగిన సంఖ్యలో అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంబులెన్స్‌లు జనసమ్మర్ధంలో చిక్కుకోకుండా వ్యూహాత్మక ప్రాంతాల్లో ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో చిన్న విగ్రహాల నిమజ్జనం కోసం ప్రతి గ్రామ పంచాయతీలో కృత్రిమ నిమజ్జన కొలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాత్కాలికంగా ప్లాస్టిక్ షీట్లతో కొలనులు ఏర్పాటు చేయడంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి మూడు నుంచి నాలుగు కృత్రిమ నిమజ్జన కొలనులు ఏర్పాటు చేయాలని సూచించారు.దీంతో సహజ నీటి వనరులపై ఒత్తిడి, కాలుష్యం తగ్గడంతో పాటు ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు సురక్షితమైన నిమజ్జన సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు.నిమజ్జన పాయింట్ల వద్ద తగిన సంఖ్యలో గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లోని గణేష్ మండపాల వద్ద పంచాయతీలు, గ్రామీణ నీటి సరఫరా విభాగం సహకారంతో తాగునీటి సౌకర్యం కల్పించాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాల్లో నీటి పైప్‌లైన్లు, ఇతర నిర్మాణాలు అడ్డంకిగా లేకుండా ముందస్తుగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని




సూచించారు. శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన పాయింట్ల వద్ద భక్తులకు తాగునీరు అందించేలా స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.నిమజ్జన కార్యక్రమం సందర్భంగా మద్యం దుకాణాలను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సూచించారు.

**నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించాలి: ఎస్పీ దరావత్ జానకి**

గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జానకి కోరారు. నిర్వాహకులు, ప్రజలు, అధికారులు, పోలీసులు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని, భారీ విగ్రహాలకు బదులుగా చిన్న విగ్రహాలు, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. డీజేలు, అధిక శబ్ద కాలుష్యంపై నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలపై మండపాల నిర్వాహకులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని చెప్పారు. గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పోలీస్ శాఖ తరపున భద్రతా సూచనలు, నిబంధనలను వివరించనున్నట్లు వెల్లడించారు. ముస్లిం, ఇతర మైనారిటీ వర్గాల జనాభా ఉన్న మిశ్రమ ప్రాంతాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవించాలని ఎస్పీ సూచించారు. మండపాల ఏర్పాటు పేరుతో రహదారులను పూర్తిగా మూసివేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు, గణేష్ మండపాల నిర్వాహకులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజలు, ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్ఓ ఏ.నిర్మల, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, జిల్లా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వీహెచ్‌పీ ప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆందోళన

## విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

## మేక మృతి.. ఇంటికి ఆనుకుని విద్యుత్ స్తంభం.. ప్రజల్లో ఆందోళన

**గండీడ్, సెప్టెంబర్ 5:**

మండల పరిధిలో విద్యుత్ భద్రతపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవైపు విద్యుత్ షాక్‌కు గురై మేక మృతి చెందగా, మరోవైపు ఇంటికి ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభంతో ఓ కుటుంబం ప్రాణభయంతో జీవిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.మండలంలోని మన్సూర్‌పల్లి గ్రామానికి చెందిన ఎదుల బుగ్గనకు చెందిన మేక మేతకు వెళ్లిన సమయంలో అంతర్ గంగాగుట్ట సమీపంలోని సల్కర్‌పేట్ గ్రామానికి చెందిన బొంబాయి బాబు పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు మేకల కాపరి బుగ్గన తెలిపారు. మృతి చెందిన మేక విలువ సుమారు రూ.20 వేల వరకు ఉంటుందని, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.అదే సమయంలో వెన్నచేడ్ గ్రామానికి చెందిన మంగలి కేశవులు కుటుంబం ఇంటికి ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభంతో తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఇంటి స్లాబ్‌కు అత్యంత సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో, వర్షాకాలంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.స్తంభం మార్పు కోసం బ్యాంకు డీడీ చెల్లించి, పలుమార్లు విద్యుత్ సిబ్బందిని కలిసి విన్నవించినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని కేశవులు తెలిపారు. ప్రాణాపాయం జరిగిన తర్వాత కాకుండా ముందుగానే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మండలంలో చోటుచేసుకుంటున్న ఈ ఘటనల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బాధితులకు నిబంధనల ప్రకారం సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# రాజీ మార్గమే రాజ మార్గం!

## - లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్

**నాగర్ కర్నూల్ :సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం వచ్చే నెలలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ గురించి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.రమాకాంత్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ మరియు చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హాజరయ్యారు.తదనంతరం మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో సెప్టెంబర్ 09 న,జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది ఈ లోక్ అదాలత్ లో భూతగాదా కేసులు,రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,కుటుంబ కేసులు, మోటారు వాహనాల ఆక్సిడెంట్ కేసులు,బ్యాంకు కేసులు తదితర పెండింగ్ కేసులను పరిష్కరించు కోవచ్చని అన్నారు.రాజీ మార్గమే రాజమార్గం అని లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీల్ లేని తీర్పును పొంది సమయం,డబ్బును ఆదా చేసుకోవచ్చున్నారు.లోకదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలు సుఖ సంతోషాలతో జీవించవచ్చని,కక్షి దారులు పగలు ప్రతీకారాలు పెంచుకోకుండా ఇరు వర్గాలు రాజీ చేసుకోవడం వల్ల మానవ సంబంధాలు బలపడ తాయిని సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా కేసులు త్వరగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ గొప్ప అవకాశమని అన్నారు.ఈ కార్యక్రమంలో నసీం సుల్తానా స్పెషల్ సెషన్స్ జడ్జ్,నిహారిక సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,గోపిక నాగ శ్రావ్య సీనియర్ సివిల్ జడ్జ్,శృతి దూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పాల్గొన్నారు.



# ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ 112 జయంతి వేడుకలు

**గద్వాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 05:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ అది లక్మి దేవమ్మా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం వారు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన వ్యక్తిత్వాన్ని సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషామాట్లాడుతూ,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందన్నారు.భారత మాజీ రాష్ట్రపతి,గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు,విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ ఏ.రాధిక,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి. సురేందర్ రెడ్డి , ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే భాస్కర్,జిటి పద్మ,అలాగే ఎంహెచ్ నాగభూషణం,డాక్టర్ వెంకటేశ్వరమ్మ,కళాశాల సూపరింటెండెంట్ జి రమేష్,తదితర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# బెక్కెం గ్రామంలో ఉపాధ్యాయుల సేవలకు ఎమ్మార్పీఎస్ అభినందన

## - బెక్కెం జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులకు ఘన సన్మానం - గురువుల బాటలో.. భావితరాల బంగారు భవిష్యత్తు

**చిన్నంబావి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఆర్‌పీఎస్ నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జి దేవని రమేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి డీఎన్ సహదేవ్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర విశేషమన్నారు. “గురువు లేనిదే విద్య గుడ్డిది” అని పేర్కొంటూ.. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని అన్నారు.ఎంఆర్‌పీఎస్ బెక్కెం గ్రామ అధ్యక్షుడు బండారి ఓమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ.. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఆర్‌పీఎస్ మండల అధికార ప్రతినిధి డీఎన్ సహదేవ్ మాదిగ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో విద్యకు, విద్యను అందించే ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యురాలు డీఎన్ రాణి కృష్ణయ్య, ఎంఆర్‌పీఎస్ గ్రామ అధ్యక్షుడు ద్యావని మహేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు సంధ్యపాగ పవన్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి జిక్కి విష్ణు మాదిగ, ఎంఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు నీరడి చింటూ మాదిగ తదితరులు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం!

- పదేళ్లు ఏం చేయని వారు.. ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలా?
- చెప్పేదంతా అబద్ధాలే.. నీతులు చెబుతున్నార!
- రాజీవ్ చౌక్ కార్నర్ మీటింగ్ లో బిఆర్ఎస్ పై మంత్రి సీతక్క ఫైర్

వనపర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం' అని పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటనీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఘాటుగా వాక్యానించారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి చిట్యాల రోడ్డు వరకు సాగిన ర్యాలీలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి సీతక్క బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం' అని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కల్యాణలక్ష్మి పథకంపై ఎవరో కేసు వేస్తే దానికి ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.72 వేల ఉద్యోగాలు ఇచ్చాంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ఉద్యోగాలు కల్పించిన విషయం వాస్తవం కాదా? అని బీఆర్ఎస్ నేతలను సీతక్క ప్రశ్నించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. అంగన్‌వాడీ, పోలీస్ శాఖల్లోనూ నియామకాలకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.రూ.300 కోట్లతో వనపర్తి అభివృద్ధివనపర్తి నియోజకవర్గంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల సహకారంతో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులకు బాటలు వేశామని సీతక్క తెలిపారు. హామ్ ప్రాజెక్టు కింద రూ.70 కోట్లతో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డులు, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించామని మంత్రి తెలిపారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






